ఉపాధ్యాయుల బదిలీ..ముల్కీ ఉద్యమం రగిలి

(ఏప్రిల్ 7 తరువాయి)



పోటీ పరీక్షల ప్రత్యేకం
ఉద్యమ చరిత్ర -2

13. కింది వాక్యాలను పరిశీలించండి.
1) 1948 డిసెంబర్‌లో జైపూర్ కాంగ్రెస్ సమావేశం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణపై 'నెహ్రూ, పటేల్, పట్టాభి సీతా రామయ్య' లతో ఒక కమిటీని ఏర్పరిచింది.
2) గొల్లపూడి సీతారామ శాస్త్రి నిరాహార దీక్ష – ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు నిరాహార దీక్ష చేపట్టిన మొదటి వ్యక్తి. 1951 ఆగస్టు 15న దీక్ష ప్రారంభించారు. 35 రోజుల తర్వాత ఆచార్య వినోబా భావే మధ్యవర్తిత్వం ద్వారా విరమించారు.
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి

వివరణ : 1948 డిసెంబర్‌లో జైపూర్ కాంగ్రెస్ సమావేశం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణపై 'నెహ్రూ, పటేల్, పట్టాభి సీతారామయ్య'లతో ఒక కమిటీ ఏర్పరిచింది. కేవలం భాషను మాత్రమే కాకుండా పరిపాలన, అభివృద్ధి, జాతీయ సమైక్యత అంశాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరపాలని 'జేవీపీ కమిటీ' సూచించింది (1949 ఏప్రిల్ 1), గొల్లపూడి సీతారామ శాస్త్రి – ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం నిరాహార దీక్ష చేసిన మొదటి వ్యక్తి. 1951 ఆగస్టు 15న దీక్ష ప్రారంభించారు. 35 రోజుల తర్వాత ఆచార్య వినోబా భావే మధ్యవర్తిత్వం ద్వారా విరమించారు. 1952, అక్టోబర్ 19 నుంచి మద్రాస్‌లోని 'బులుసు సాంబమూర్తి' గృహంలో పొట్టిశ్రీరాములు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. దీక్ష 50వ రోజున మద్రాసును సందర్శించిన నెహ్రూ.. మద్రాస్ వదులుకుంటే ప్రత్యేకాంధ్ర ఏర్పాటు కష్టం కాదని తెలిపారు. 58 రోజుల తర్వాత 1952, డిసెంబర్ 15న పొట్టి శ్రీరాములు మరణంతో హింస, నిరసనలు పెరిగాయి. డిసెంబర్ 19న నెహ్రూ ప్రత్యేకాంధ్ర రాష్ట్ర ఏర్పాటును పార్లమెంట్‌లో ప్రకటించారు.

14. కింది వాక్యాలను పరిశీలించండి.
1) హైదరాబాద్ రాష్ట్రంలో విద్యా సంస్కరణల్లో భాగంగా ప్రతి 1000 జనాభా గల గ్రామానికి పాఠశాలను ఏర్పాటు చేశారు.
2) ఆసామి షక్మీ చట్టం – 1944 : ఎం. ఎస్ భరూచ కమిటీ సూచనల మేరకు ఈ చట్టం రూపొందించారు.
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు **జవాబు : బి**

వివరణ : విద్యా సంస్కరణలు
- విద్యా సంస్కరణల్లో భాగంగా ప్రతి 500 జనాభా ఉన్న గ్రామానికి పాఠశాలను ఏర్పాటు చేశారు. మొదటి తరగతి నుంచి మాతృభాషలో బోధన ప్రవేశపెట్టారు. దీనికి తోడుగా 5వ తరగతి నుంచి ఇంగ్లిష్ భాష ప్రవేశ పెట్టారు. మాతృభాషలో విద్యాబోధన ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం హైదరాబాద్. మొదటి ముఖ్యమంత్రిగా బూర్గుల రామకృష్ణారావు చరిత్రలో నిలిచారు.

15. కింది వాక్యాలను పరిశీలించండి.
1) 1951 , ఏప్రిల్ 18న వినోబా భావే భూదానోద్యమ మొదటి పాదయాత్రను పోచంపల్లి నుంచి ప్రారంభించారు.
2) వినోబా భావే ఈ మొదటి పాదయాత్రకు కేతిరెడ్డి కోదండరాం రెడ్డి బాధ్యత వహించారు.
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి

వివరణ : 1951 ఏప్రిల్ 18న వినోబాభావే భూదానోద్యమ మొదటి పాదయాత్రను పోచంపల్లి నుంచి ప్రారంభించి అక్కడ నుంచి వరంగల్ వెళ్లారు. ఈ పాదయాత్ర తెలంగాణలో 51 రోజుల పాటు దాదాపు 200 గ్రామాల్లో జరిగింది. సుమారు 1,90,000 ఎకరాలు, నల్లగొండ, వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి, కడప జిల్లాలకు చెందిన భూస్వాములు దానం చేశారు. వినోబాభావే మొదటి పాదయాత్రకు కేతిరెడ్డి కోదండరాంరెడ్డి ఇన్‌చార్జ్‌గా వ్యవహరించారు.

16. కింది వాక్యాలను పరిశీలించండి.
1) జె.వి.పి. కమిటీ తన నివేదికను 1949, ఏప్రిల్ 5న సమర్పించింది
2) జె.వి.పి. కమిటీ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును కొన్నాళ్లు వాయిదా వేయాలని సూచించింది. కానీ ఆంధ్రరాష్ట్ర విషయంలో మాత్రం ప్రజల నుంచి డిమాండ్ వచ్చినప్పుడు దాన్ని పరిశీలించవచ్చని పేర్కొంది.
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి

వివరణ – జె.వి.పి కమిటీ
- ఎస్.కె.ధార్ కమిషన్ నివేదికను సమర్పించిన కొన్ని రోజులకే ఈ సమస్యను పరిష్కరించడానికి 1948 డిసెంబర్‌లో భారత జాతీయ కాంగ్రెస్ (INC) సమావేశం పట్టాభి సీతారామయ్య అధ్యక్షతన జైపూర్‌లో జరిగింది. ఈ సమావేశంలో జె.వి.పి. కమిటీ తన నివేదికను 1949, ఏప్రిల్ 5న సమర్పించింది. ఈ కమిటీ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును కొన్నాళ్లు వాయిదా వేయాలని సూచించింది. కానీ ఆంధ్రరాష్ట్ర విషయంలో మాత్రం ప్రజల నుంచి డిమాండ్ వచ్చినప్పుడు దాన్ని పరిశీలించవచ్చని పేర్కొంది. నాన్చుడు ధోరణిలో ఉన్న కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల విసుగు చెందిన ప్రజలు ఆందోళనలు ప్రారంభించారు. మద్రాస్ శాసనసభలోని ఆంధ్ర, ఆంధ్రేతర శాసన సభ్యుల సమాన ప్రాతినిధ్యంతో 'విభజన కమిటీ'ని ఏర్పాటు చేయాలని మద్రాసు ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం కోరింది.

17. కింది వాక్యాలను పరిశీలించండి.
1) 1957, నవంబర్ 1న రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం అమల్లోకి వచ్చింది.
2) భారతదేశంలో గతంలో ఉన్న రాష్ట్రాలు రద్దు చేసి నూతనంగా 14 రాష్ట్రాలు, 6 కేంద్ర పాలిత ప్రాంతాలను ఏర్పాటు చేశారు.
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : బి

వివరణ – రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ రాష్ట్రాల పునర్ విభజన బిల్లును ఆమోదించారు.
- 1956 నవంబర్ 1న రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం అమలులోకి వచ్చింది. భారతదేశంలో గతంలో ఉన్న రాష్ట్రాలు రద్దు చేసి నూతనంగా 14 రాష్ట్రాలు, 6 కేంద్ర పాలిత ప్రాంతాలను ఏర్పాటు చేశారు.

18. కింది వాక్యాలను పరిశీలించండి.
1) 1952 హైదరాబాద్‌లో తొలి సాధారణ ఎన్నికలు జరిగాయి.
2) హైదరాబాద్ రాష్ట్రంలో మొత్తం 175 శాసన సభ్యులు ఉండేవారు.
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి

వివరణ – 1952 హైదరాబాద్‌లో మొదటి సాధారణ ఎన్నికలు జరిగాయి. హైదరాబాద్ రాష్ట్రంలో మొత్తం 175 శాసన సభ్యులు ఉండేవారు.

19. కింది వాక్యాలను పరిశీలించండి.
1) పొట్టి శ్రీరాములు 1952, అక్టోబర్ 19న మద్రాసు నగరంలో బులుసు సాంబమూర్తి ఇంట్లో ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించారు
2) పొట్టి శ్రీరాములు 59 రోజులు దీక్షచేసి 1952, డిసెంబర్ 15న మరణించారు.
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : ఎ

వివరణ : చాలా కాలంగా ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని కోరుతున్న ప్రజల ఆకాంక్షను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని పొట్టి శ్రీరాములు 1952, అక్టోబర్ 19న మద్రాసు నగరంలో బులుసు సాంబమూర్తి ఇంట్లో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాలేదు. 58 రోజులు దీక్షచేసి 1952, డిసెంబర్ 15న మరణించారు.

20. కింది వాక్యాలను పరిశీలించండి.
నిజాం కాలంలో స్వీయ సంస్కరణల గురించి సంబంధించి కింది వాటిలో సరైనది?
1) అత్యంత కింది స్థాయి సివిల్ కోర్టులను బుజంగ్ అంటారు
2) అత్యంత కింది స్థాయి క్రిమినల్ కోర్టులను కుర్ద్ అంటారు
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి

21. వరంగల్ ముల్కీ ఉద్యమం ప్రారంభం.
నిశ్చితం (ఎ) హనుమకొండలోని సెంట్రల్ మిడిల్ స్కూల్ ప్రిన్సిపల్‌గా ఉన్న రషీద్ – అల్ – హసన్‌ను పార్థసారథి వేధింపులకు గురిచేయగా అతడు మరణించడం మొదలైన సంఘటనల ఫలితంగా వరంగల్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు 1952లో ముల్కీ ఉద్యమాన్ని ప్రారంభించారు.
కారణం (ఆర్) : ఈ విషయం తెలుసుకున్న సుమారు నాలుగు వేల మంది విద్యార్థులు హనుమకొండ చౌరస్తా నుంచి 'నాన్– ముల్కీ గో బ్యాక్' ఇడ్లీ – సాంబార్ గో బ్యాక్ అనే నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ఊరేగింపు ప్రదర్శన చేశారు.
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) (ఎ), (ఆర్) రెండూ సత్యం (ఎ), (ఆర్)కు సరైన వివరణ
బి) (ఎ), (ఆర్) రెండూ సత్యం (ఎ), (ఆర్)కు సరైన వివరణ కాదు
సి) (ఎ) సత్యం, కాని (ఆర్) అసత్యం
డి) (ఎ) అసత్యం, కాని (ఆర్) సత్యం
జవాబు : ఎ

వివరణ : వరంగల్ ముల్కీ ఉద్యమం ప్రారంభం 1952 జూన్ – జూలై నెలల్లో, వరంగల్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్‌గా ఉన్న పార్థసారథి 180 మంది ఉపాధ్యాయులను ఒకేసారి మూకుమ్మడిగా బదిలీ చేశారు. వీరిలో కొంతమందిని దూరప్రాంతాలకు బదిలీ చేయగా మరికొంత మందిని క్రమశిక్షణ చర్యల పేరుతో ఇబ్బందులు పెట్టారు. అంతేకాకుండా హనుమకొండలోని సెంట్రల్ మిడిల్ స్కూల్ ప్రిన్సిపల్‌గా ఉన్న రషీద్ – అల్ – హసన్‌ను పార్థసారథి వేధింపులకు గురిచేస్తే అతడు మరణించడం వంటి సంఘటనల ఫలితంగా వరంగల్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు 1952లో ముల్కీ ఉద్యమాన్ని ప్రారంభించారు. 1952, జూన్ 28న, జూలై 15న సెంట్రల్ మిడిల్ స్కూల్‌కు చెందిన 9 మంది ఉపాధ్యాయులు, పార్థసారథి చేసిన అక్రమాలపై ప్రభుత్వ ఉన్నతాధికారులకు కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి హయగ్రీవాచారి ఫిర్యాదు చేశారు. 1952, జూలై 26న, ఫిర్యాదులను విచారించడానికి విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ డా. షెండార్కర్ వరంగల్ వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న సుమారు నాలుగువేల మంది విద్యార్థులు హనుమకొండ చౌరస్తా నుంచి 'నాన్–ముల్కీ గో బ్యాక్', 'ఇడ్లీ – సాంబార్ గో బ్యాక్' అనే నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ఊరేగింపు ప్రదర్శన చేశారు. ఈ విధంగా ముల్కీ ఉద్యమం క్రమంగా ప్రారంభమై హైదరాబాద్ రాష్ట్రం అంతటా విస్తరించింది.

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే స్టుటోరియల్స్

డైలీ కరెంట్ అఫైర్స్ ప్రశ్నలు

Books & Authors

In God's Mirror:	The theyyams of Malabar - Pepita Seth
Never Out of Print:	The Rupa Story- Rajen Mehra
Jagdish Chandra Bose:	The Reluctant Physicist- Sudipto Das
Gentel Resistance:	The Autobiogrphy of Chandi prasad Bhatt
The Neeraj Chopra Story:	The man of Who made History - Norris Pritam
A Modren History of Jammu & Kashmir, Volume Three	- The Times of Turbulence (1975-2021)

1. రాష్ట్రంలో ప్రస్తుత ఓటర్ల సంఖ్య ఎంత?
1) 3 కోట్లు 2) 3.50 కోట్లు
3) 3.31 కోట్లు 4) 3.13 కోట్లు
జవాబు: 3

2. దేశంలో 2022–23లో చేపట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల సామాజిక తనిఖీ వందశాతం పూర్తి చేసిన రాష్ట్రాలు ఏవి?
1) తమిళనాడు, ఏపీ 2) తెలంగాణ, కేరళ
3) మహారాష్ట్ర, కర్ణాటక
4) రాజస్థాన్, ఉత్తరప్రదేశ్
జవాబు: 2

3. విద్యుత్ ఉత్పత్తిలో ఒడిశాకు చెందిన దార్లపల్లి నేషనల్ థర్మల్ పవర్ స్టేషన్ అగ్రస్థానంలో నిలిచింది. రెండో స్థానంలో నిలిచిన స్టేషన్ ఏది ?
1) సాత్పూరా థర్మల్ పవర్ ప్లాంట్
2) చంద్రాపూర్ థర్మల్ పవర్ ప్లాంట్
3) ఉడిపి థర్మల్ పవర్ ప్లాంట్
4) కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్0
జవాబు: 4

4. ఆర్‌బీఐ ఇటీవల 90వ వార్షికోత్సవాన్ని పూర్తిచేసుకుంది. అయితే ఆర్‌బీఐని ఎప్పుడు ప్రారంభించారు?
1) 1935, ఏప్రిల్ 1 2) 1935, ఏప్రిల్ 10
3) 1935, మార్చి 31
4) 1934, ఏప్రిల్ 1 జవాబు: 1

5. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి అసోచామ్ అధ్యక్షుడిగా ఎవరు నియమితులయ్యారు?
1) అజయ్ సింగ్ 2) సంజయ్ నాయర్
3) సంజయ్ భన్సల్ 4) పల్గుణి నాయర్
జవాబు: 2

సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్ సౌజన్యంతో...

విద్య, ఉద్యోగ సమాచారం

యూపీఎస్సీ..

కేంద్రంలోని వివిధ విభాగాల్లో కింది ఖాళీల భర్తీకి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ప్రకటన విడుదల చేసింది.

- **మొత్తం ఖాళీలు:** 109
- **పోస్టులు:** మెడికల్ ఆఫీసర్ (ఆయుర్వేద), స్పెషలిస్ట్, రీసెర్చ్ అసిస్టెంట్, సైంటిస్ట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 2
- **వెబ్‌సైట్:** https://www.upsconline.nic.in

ఎంఎస్ డేటా సైన్స్...

ఇండోర్‌లోని ఐఐఎం, ఐఐటీలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎంఎస్ కోర్సులో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.

- **కోర్సు:** మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇన్ డేటా సైన్స్ అండ్ మేనేజ్‌మెంట్
- **కోర్సు కాలవ్యవధి:** రెండేండ్లు
- **అర్హతలు, ఎంపిక** తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 10
- **వెబ్‌సైట్:** https://msdsm.iiti.ac.in

ఎగ్జిక్యూటివ్ పోస్టులు

న్యూఢిల్లీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియాలో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 30
- **పోస్టులు:** సీఆర్‌సీ ఎగ్జిక్యూటివ్
- **అర్హతలు:** ఐసీఎస్ఐలో మెంబర్ అయి ఉండాలి
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 15
- **వెబ్‌సైట్:** https://www.icsi.edu/careers

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం
- డీఎస్సీ/టెట్ ప్రత్యేకం – పీఐఈ, సోషల్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

అతి సన్నిహిత సంబంధం ఉన్న జీవుల మధ్య జరిగే ప్రజననం?

టెట్ డీఎస్సీ ప్రత్యేకం
బయాలజీ

1. కామెర్ల వ్యాధిని కలుగజేసే వైరస్ వ్యాప్తి చెందే విధానం?
1) గాలి ద్వారా 2) నీటి ద్వారా
3) జంతువుల ద్వారా
4) ఆహారం ద్వారా
2. కింది వాటిలో దీర్ఘకాలిక వ్యాధి?
1) గుండె 2) కాలేయం
3) మూత్ర పిండాలు
4) జీర్ణాశయ అల్సర్
3. కింది వాటిలో దీర్ఘకాలిక వ్యాధి?
1) మలేరియా 2) ఫైలేరియా
3) టైఫాయిడ్ 4) కలరా
4. పౌష్టికాహారం దొరకకపోవడం వ్యాధి కారకంలో ఎన్నో దశకు చెందిన కారణం?
1) ప్రథమ దశ 2) ద్వితీయ దశ
3) తృతీయదశ 4) చతుర్థ దశ
5. తల్లి నుంచి బిడ్డకు సోకకుండా చేయగలిగే వ్యాధి?
1) మెదడు వాపు 2) కలరా
3) టైఫాయిడ్ 4) ఎయిడ్స్
6. కింది వాటిలో లైంగిక సంబంధాల వల్ల వచ్చే వ్యాధి?
1) మలేరియా 2) ఫైలేరియా
3) గనేరియా 4) డిప్తీరియా
7. హెపటైటిస్ వ్యాధి కలుగజేసే వైరస్ దేని ద్వారా వ్యాప్తి చెందుతుంది?
1) గాలి 2) ఆహారం
3) నీరు 4) జంతువులు
8. కింది వాటిలో హెల్మింథిస్ జాతి క్రిములు వల్ల కలిగే వ్యాధి?
1) మలేరియా 2) ఫైలేరియా
3) టైఫాయిడ్ 4) డెంగ్యూ జ్వరం
9. క్షయ వ్యాధి లక్షణం?
1) శరీర బరువు తగ్గటం
2) శ్వాస వ్యవస్థ దెబ్బతినడం
3) పూర్తిగా అలసట చెందడం
4) పైవన్నీ
10. జీర్ణాశయ అల్సర్‌కు కారణమయ్యే బ్యాక్టీరియా?
1) రైబోజియం లెగ్యూమినోశారమ్
2) హెలికోబాక్టర్ పైలోరి
3) క్లాస్ట్రిడియం బొట్యులినం
4) విబ్రియోకామా
11. వారెన్, మార్షల్‌కు నోబెల్ బహుమతి లభించిన సంవత్సరం?
1) 2003 2) 2004
3) 2005 4) 2006
12. వంద సంవత్సరాల క్రితం ఏ మహమ్మారి సర్వ సాధారణం?
1) ఎయిడ్స్ 2) క్షయ
3) మశూచి 4) కలరా
13. ఆరోగ్య సేవలు అందించే ఉచిత ఫోన్ నంబర్?
1) 100 2) 103
3) 104 4) 108
14. సీపీఆర్ అంటే?
1) Cardio -Pulse Resuscitation
2) Cardio -Pulmonary Reuse
3) Cardio -Pulmonary Resuscitation & Restart
4) Cardio -Pulse & Restart
15. గ్రామీణ నిరుపేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన మొబైల్ వైద్య సేవలు?
1) 104 2) 100
3) 108 4) 101
16. ఫిక్స్‌డ్ డే హెల్త్ సర్వీస్‌గా పేరొందిన సేవలు?
1) 1098 2) 104
3) 108 4) 101
17. ప్రమాదం జరిగినపుడు వైద్య సహాయం కోసం చేయవలసిన ఫోన్ నంబర్?
1) 108 సేవలు 2) 104 సేవలు
3) 100 సేవలు 4) 101 సేవలు
18. అపర సంజీవనిగా పేరొందిన సేవలు?
1) 100 సేవలు 2) 104 సేవలు
3) 100 సేవలు 4) 1098 సేవలు
19. సీపీఆర్ ప్రక్రియ దేని పని తీరును నిలబెడుతుంది?
1) గుండె 2) మూత్రపిండం
3) కాలేయం 4) మెదడు
20. కింది వాటిని జతపరచండి?
1) అపర సంజీవని ఎ) 108 సేవలు
2) ఫిక్స్‌డ్ డే హెల్త్ సర్వీస్ బి) 104 సేవలు
3) జీర్ణాశయ అల్సర్ సి) హెలికోబాక్టర్ పైలోరి
4) యాంటీ బయాటిక్ డి) పెన్సిలిన్
5) నీరు ఇ) కలరా
1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి, 5–ఇ
2) 1–ఇ, 2–డి, 3–సి, 4–బి, 5–ఎ
3) 1–సి, 2–ఇ, 3–డి, 4–ఎ, 5–బి
4) 1–బి, 2–ఇ, 3–డి, 4–ఎ, 5–సి

సమాధానాలు

1–2	2–4	3–2	4–2
5–4	6–3	7–3	8–2
9–4	10–2	11–2	12–3
13–3	14–3	15–1	16–2
17–1	18–3	19–1	20–1

1. బ్యాక్టీరియాలను పరిశీలించి, వర్ణించిన గుర్తింపు కింది వారిలో ఎవరికి దక్కుతుంది?
1) ఆంటోనివాన్ లీవెన్ హుక్
2) లూయీ పాశ్చర్
3) ఎ హేబర్ బర్గ్
4) పై అందరూ
2. బ్యాక్టీరియాలజీ పితామహుడిగా ఎవరిని పరిగణిస్తారు?
1) ఎ హేబర్ బర్గ్
2) లూయీ పాశ్చర్
3) లామార్క్
4) హ్యూగోడివ్రీస్
3. మానవునిలో మలేరియా వ్యాధిని కలుగజేసే ప్లాస్మోడియం అనే సూక్ష్మజీవి కింది సమూహానికి చెందినది?
1) బ్యాక్టీరియా
2) శిలీంధ్రాలు
3) ప్రొటోజోవా
4) సూక్ష్మ ఆర్థ్రోపొడా
4. సూక్ష్మజీవ నాశకాలు నయం చేసే బ్యాక్టీరియా వ్యాధి ఏది?
1) టైఫాయిడ్ 2) క్షయ
3) గనేరియా 4) పైవన్నీ
5. మొదట మశూచి వ్యాధికి టీకా కనుగొన్న వ్యక్తి?
1) ఎడ్వర్డ్ జెన్నర్
2) జోనస్‌సాక్
3) ఆల్బర్ట్ సాబిన్
4) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
6. పెన్సిలియం నోటెటమ్ అనే శిలీంధ్రం నుంచి పెన్సిలిన్‌ను తయారు చేసినందుకు 1945లో ఫ్లెమింగ్‌తోపాటు ఎవరికి నోబెల్ బహుమతి ప్రదానం చేశారు?
1) హోవర్డ్ ఫ్లోరి 2) ఎర్నెస్ట్ బి. బైన్
3) పై ఇద్దరూ 4) లీవెన్ హుక్
7. లెగ్యుమినేసి (చిక్కుడుజాతి) మొక్కల వేరు బుడిపెల్లో సహజీవనం చేయడం ద్వారా నత్రజని స్థాపన చేసే బ్యాక్టీరియా?
1) రైజోబియం 2) నాస్టోక్
3) అనబినా 4) అజటోబాక్టర్
8. పోలియో (శిశు పక్షవాతం) వ్యాధిని చిన్న పిల్లల్లో కలిగించేది?
1) బ్యాక్టీరియా 2) వైరస్
3) ప్రొటోజోవా 4) శిలీంధ్రం
9. కింది వాటిలో కోళ్లకు రాని వ్యాధిని గుర్తించండి?
1) ఫౌల్‌స్టాక్స్ 2) బర్డ్‌ఫ్లూ
3) కాక్సిడయాసిస్ 4) రేబిస్
10. ఆంథ్రాక్స్ వ్యాధికి టీకా, రేబిస్ వ్యాక్సిన్‌ను, పాశ్చరైజేషన్‌ను కనుగొన్న బ్యాక్టీరియాలజీ పితామహుడు అని పిలిచే వ్యక్తి ఎవరు?
1) లూయీ పాశ్చర్ 2) ఎడ్వర్డ్ జెన్నర్
3) లిన్నేయస్
4) ఆంటోనివాన్ లీవెన్ హుక్
11. వేరుశనగలో శిలీంధ్రం ద్వారా కలిగే టిక్కా తెగులు దేని ద్వారా వ్యాపిస్తుంది?
1) గాలి 2) విత్తనాలు
3) పై రెండూ 4) కీటకాలు
12. మొదటిసారి మరిగించడం ద్వారా సూక్ష్మజీవులను చంపవచ్చని నిరూపించిన వారు?
1) పాశ్చర్ 2) లిన్నేయస్
3) లాజ్జారో స్పాల్లాజని 4) పైవన్నీ
13. ప్రధానమైన జన్యు పదార్థం బ్యాక్టీరియంలో క్రోమోజోమ్‌కు అదనంగా బ్యాక్టీరియమ్‌లలో ఉండే చిన్న వలయాకార రెండు పోగుల డీఎన్ఏ అణువులను ఏమంటారు?
1) ప్లాస్మిడ్‌లు
2) కేంద్రకామ్లాలు
3) మైటో కాండ్రియా
4) రైబోసోములు
14. కింది వాటిలో రసాయన స్వయం పోషి తాన్ని గుర్తించండి?
1) నైట్రోసోమోనాస్
2) నైట్రో బాక్టర్
3) బెగ్గియోటా
4) పైవన్నీ
15. మానవునిలో టైఫాయిడ్ వ్యాధిని కలుగజేసే బ్యాక్టీరియా?
1) ట్రిపోనిమా పల్లిడమ్
2) నిస్సేరియా గనేరియా
3) లిబ్రియోకలరే
4) సాల్మోనెల్లా టైఫిమ్యూరియమ్

సమాధానాలు

1–1	2–2	3–3	4–4
5–1	6–3	7–1	8–2
9–4	10–1	11–3	12–3
13–1	14–4	15–4	

1. అతి సన్నిహిత సంబంధం ఉన్న జీవుల మధ్య జరిగే ప్రజననం ఏది?
1) రేఖా ప్రజననం
2) అతి సన్నిహిత ప్రజననం
3) బాహ్య సంపర్కం
4) పర ప్రజననం
2. వరణం, ఎంపికలు దేనికి సంబంధించినవి?
1) పర ప్రజననం
2) బాహ్య సంపర్కం
3) అంతః ప్రజననం
4) జాతి సంకరణం
3. కాల్షియం క్లోరైడ్ ద్రావణం ద్వారా ప్రేరేపించినప్పుడు సంయుక్త బీజం డీఎన్ఏను గ్రహించే పద్ధతి?
1) ట్రాన్స్ ఫెక్షన్ 2) ట్రాన్స్ డక్షన్
3) ట్రాన్స్‌ఫర్మేషన్ 4) ట్రాన్స్ పొజిషన్
4. జంతు పరివర్తత ప్రయోగాల్లో, వేరుచేసి జన్యువును దేనితో అనుసంధానిస్తారు?
1) ప్రమోటర్ 2) ఆపరేటర్
3) వేరుగా ఏ వాహకంలోనైనా
4) రెగ్యులేటర్ జన్యువు
5. అనాదిగా మానవుడు జంతువుల ప్రజననకు ప్రయోగించిన సరళమైన పద్ధతి?
1) జంతువుల వరణం
2) పర ప్రజననం
3) క్లోనింగ్
4) కృత్రిమ బీజవాహం
6. తెలియని జంతు సంపద నుంచి జన్యు రీత్యా సమయుగ్మజపు జనాభాను పొందాలంటే ఉపయోగపడే పద్ధతి?
1) అంతఃప్రజననం
2) బాహ్య సంపర్కం
3) పర ప్రజననం 4) ఎంపిక
7. వేటి సంకరణ వల్ల హెన్నీ ఏర్పడుతుంది?
1) మగ గాడిద, ఆడ గుర్రం
2) ఆడ గాడిద, మగ గుర్రం
3) మగ గాడిద, ఆడ గాడిద
4) ఆడ గుర్రం, మగ గుర్రం
8. వేటి సంకరణ వల్ల కంచర గాడిద ఏర్పడుతుంది?
1) మగ గాడిద, ఆడ గుర్రం
2) మగ గుర్రం, ఆడ గాడిద
3) మగ గాడిద, ఆడ గాడిద
4) ఆడ గుర్రం, మగ గుర్రం
9. ఏ సంకరణ వల్ల ఫల వంతమైన సంతతి తరం ఏర్పడుతుంది?
1) మగ గాడిద, ఆడ గుర్రం
2) మగ గుర్రం, ఆడ గాడిద
3) మగ గాడిద, ఆడ గాడిద
4) పైవన్నీ
10. డాలీ దృశ్యరూపేణా కింది వాటిలో దేన్ని పోలి ఉంటుంది?
1) సరోగేట్ తల్లి
2) అండదాత
3) శాఖీయ కణదాత
4) శుక్రకణ దాత
11. అడకత్తెరలు అంటే?
1) ఆక్సిడోరిడక్టేజ్‌లు
2) ప్రోటీయేజ్‌లు
3) పాలిన్‌డ్రోమ్‌లు
4) రెస్ట్రిక్షన్ ఎండో న్యూక్లియేజ్‌లు
12. రెస్ట్రిక్షన్ ఎండో న్యూక్లియేజ్‌లను ఎవరు కనుగొన్నారు?
1) నాథన్స్ 2) ముల్లర్
3) ఎరికే 4) హేబర్‌లాండ్
13. డీఎన్ఏ అతుక్కొనే కొనల మధ్య దేని ద్వారా బంధాన్ని ఏర్పరచవచ్చు?
1) డీఎన్ఏ లైగేజ్
2) డీఎన్ఏ పాలిమరేజ్
3) ఆల్లోలేజ్
4) ఎండోన్యూక్లియేజ్‌లు

సమాధానాలు

1–2	2–3	3–1	4–1
5–1	6–1	7–2	8–1
9–3	10–1	11–4	12–1
13–1			

ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స